VC NEWS

వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శుక్రవారం 30 అక్టోబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 144

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



భాగ్యనగరానికి తాగునీటి ముప్పు!

తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం సాధ్యమే

- తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం ఫార్మా, ఏరోస్పేస్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ రంగాల్లో అపార అవకాశాలు
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

పెట్టుబడుల కోసం తెలంగాణ సర్కార్ ఢిల్లీలో గ్లోబల్ షో మొదలెట్టింది.. తాజ్ ప్యాలెస్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్' కర్టెన్ రైజర్ సదస్సు ప్రారంభమైంది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న గ్లోబల్ సమిట్‌కు ముందస్తుగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించి.. తెలంగాణలో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనకు బూస్ట్ ఇవ్వడమే సర్కార్ టార్గెట్!

'ఆ ౫౫౦ ఎకరాలు తెలంగాణ ప్రభుత్వానివే' .. సుప్రీంకోర్టు సంచలన తీర్పు!

అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న ఏపీకి అండగా నిలిచిన తెలంగాణ

చంద్రబాబు విజ్ఞప్తికి వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి రేవంత్ సర్కార్ సానుకూల స్పందన

విద్యుత్ పునరుద్ధరణ పనులకు 500 మంది సిబ్బంది తరలింపు

తుపాను కారణంగా 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం

విపత్కర సమయంలో తెలుగు రాష్ట్రాల మధ్య అరుదైన స్నేహబంధం

ఎన్ని గెలిచామన్నది కాదు.. ఎక్కడ గెలిచామన్నది ముఖ్యం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ ద్వారా భాజపాకు బుల్లెట్ దింపాం

రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం: మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్: నాలుగు రాష్ట్రాల్లో బ్యాలెట్ ద్వారా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపాకు బుల్లెట్ దింపామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే సంకల్పంతో రాహుల్‌గాంధీ ప్రజల్లో తీసుకొచ్చిన చైతన్యానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఆయన గురువారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్యాలెట్ ద్వారా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలుచుకుందంటూ ప్రధాని మోదీ చేసిన విమర్శలపై స్పందించారు. రాజకీయాల్లో ఎన్ని గెలిచామన్నది ముఖ్యం కాదని.. ఎక్కడ గెలిచామన్నది ముఖ్యమన్నారు. 'మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గంలో భాజపా ఓడిపోయింది. అక్కడ ఇండియా కూటమి పార్టీ అయిన ఎస్పీ అభ్యర్థి గెలుపొందారు. ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయం ఉన్న, సీఎం దేవేంద్ర ఫడణవీస్ సొంత నగరం కూడా అయిన నాగ్‌పూర్‌లో భాజపాపై కాంగ్రెస్ గెలిచింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రాతినిధ్యం వహిస్తున్న లఖ్‌నవూతోపాటు భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాజకీయ ప్రాబల్యం ఉన్న పట్నాలోనూ భాజపా ఓడిపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి సొంత గడ్డ గోరఖ్‌పుర్‌లో భాజపా 307 స్వల్ప ఓట్లతోనే గెలుపొందింది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోయిందని భాజపా నేతలు అంటున్నారు.. ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్రలలో భాజపా సర్కారు ఓడిపోయిందని ఆ పార్టీ నేతలు చెప్పదల్చుకున్నారా..? మోదీ పాలనపై వ్యతిరేకతకు ఈ ఫలితాలే నిదర్శనం. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వ్యవహారాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీ పర్యవేక్షిస్తుందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

నేడు ప్రత్యేక బస్సుల్లో దిల్లీకి కాంగ్రెస్ శ్రేణులు

సర్‌కు వ్యతిరేకంగా నవంబరు 1న కాంగ్రెస్ దిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహించనున్న 'ఓట్ బచావో-దేశ్ బచావో' ర్యాలీ, బహిరంగ సభల్లో పాల్గొనడానికి తెలంగాణ నుంచి 5 వేల మందికి పైగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లనున్నారు. రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లకు అనుమతి నిరాకరించడంతో పీసీసీ 70 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.

పలువురు నాయకులు సొంత ఖర్చులతో రెండు, మూడు బస్సుల చొప్పున సమకూర్చుతున్నారు. మొత్తంగా ప్రత్యేక బస్సుల్లో 3 వేల మందికి పైగా దిల్లీకి వెళ్లనున్నారు. ఈ బస్సులన్నీ ఆయా జిల్లా కేంద్రాల నుంచి శుక్రవారం(30న) ఉదయం బయలుదేరి, మధ్యాహ్నం వరకు ఆదిలాబాద్ చేరుకుంటాయి.

"పానీ" పేరుతో జలమండలి ప్రత్యేక యాప్..

హైదరాబాద్: నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు హైదరాబాద్ జలమండలి (ఎవీఔలాదీ) ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా " పానీ" యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో ఈ యాప్‌ను రూపొందించినట్లు చెప్పారు. జల మండలి సిబ్బంది ద్వారా అన్ని ప్రాంతాల్లో పర్యవేక్షణ సాధ్యం కాదని, అందుకే ప్రజలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్టు చెప్పారు. 'పానీ' యాప్ ద్వారా ప్రతి పౌరుడు 'సేవ్ వాటర్ వలంటీర్'గా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్టు తెలిపారు. నీటి దుర్వినియోగంపై ఫిర్యాదు చేసే వలంటీర్లు కూడా జలసంరక్షణ చేసినట్లేన న్నారు. సమాజం బాగుండాలనుకునే ప్రతి వ్యక్తి నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలని సూచించారు.

ఎల్‌నినో పడగ.. మార్చినాటికి భారత్‌లో

55వేల మరణాలు..!

భారత్‌పై 55 వేల మరణాల ముప్పు అంచనా.. ప్రపంచానికి 3.73 లక్షల డేంజర్ బెల్స్! పసిఫిక్‌లో హీట్ బాంబ్.. గ్లోబల్ వార్మింగ్‌తో జనం గుండెల్లో గుబులు! జాగ్రత్త ..ఎన్నడూ సూడని ఎండ

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..

తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

- కరవు పరిస్థితులను చంద్రబాబు గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్
- అక్కడ లేని కరవు తెలంగాణలో ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ
- కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

వేగుచుక్క

‘ఆ 550 ఎకరాలు తెలంగాణ ప్రభుత్వానివే’ .. సుప్రీంకోర్టు సంచలన తీర్పు!

న్యూఢిల్లీ : తెలంగాణ రాజకీయాల్లో, రియల్ ఎస్టేట్ రంగంలో సుదీర్ఘ కాలంగా సంచలనం సృష్టిస్తున్న మియాపూర్ భూముల వివాదంపై సుప్రీంకోర్టు సంచలన తుది తీర్పు వెలువరించింది. వివాదాస్పద 550 ఎకరాల విలువైన భూములు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని అత్యున్నత న్యాయ స్థానం స్పష్టం చేసింది. హైదరాబాద్ శివారులోని మియాపూర్ సర్వే నెంబర్ 100, ఇతర సర్వే నెంబర్లలో ఉన్న వందలాది ఎకరాల భూములకు సంబంధించి ప్రైవేట్ వ్యక్తులు, హౌసింగ్ సొసైటీలు, వివిధ వ్యక్తుల తరపున కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసిన వారిలో బండారి రామచందర్ తదితరులు దాఖలు చేసిన సివిల్ అప్పీళ్లను కోర్టు కొట్టివేసింది. 1949 నాటి జాగీర్ల రద్దు చట్టం ప్రకారమే ఈ భూములన్నీ అప్పట్లోనే రాష్ట్ర ప్రభుత్వ పరం అయ్యాయని ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. ఆ నాటి కాలంలోనే సంబంధిత జాగీర్దార్లు ప్రభుత్వానికి భూములు ఇచ్చి అందుకు నష్టపరిహారాన్ని కూడా తీసుకున్నారని కోర్టు తేల్చిచెప్పింది. కబ్జాదారులు, కొందరి వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై పహాణీల్లో అక్రమంగా తమ పేర్లను నమోదు చేయించుకున్నారని సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ భూమిని కాజేసేందుకు యత్నించారని పేర్కొంది. మియాపూర్ భూములపై కబ్జాదారులు, ప్రైవేట్ వ్యక్తులు సమర్పించిన పత్రాలన్నీ నకిలీవేనని ధర్మాసనం కుండబద్దలు కొట్టింది. ఎలాంటి చట్టబద్ధమైన ఆధారాలు లేకుండా ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవడానికి చేసిన ప్రయత్నాలను సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా తప్పుపట్టింది. వేల కోట్ల రూపాయల విలువైన అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు కాజేసేందుకు చేసిన కుట్రలకు సుప్రీంకోర్టు తుది తీర్పుతో గట్టి చెక్ పడినట్లయింది. ఈ తీర్పు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీ చట్టపరమైన ఊరట లభించినట్టయింది.

ఘనంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 కర్టెన్ రైజర్.. కేంద్ర మంత్రి ఏం చెప్పారంటే..

ఢిల్లీ: వికసిత్ భారత్ 2047 లక్ష్య సాధనకు భారతీయులందరూ కలిసి పనిచేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. దేశ ఆర్థికాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 కర్టెన్ రైజర్ కార్యక్రమం ఢిల్లీ వేదికగా ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, పలువురు పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం దసరా, కర్వా చౌత్, దీపావళి పండుగల రోజులు నడుస్తున్నాయని అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026తో మరో పండుగ వచ్చిందని పేర్కొన్నారు. 700 ఏళ్ల క్రితమే కాకతీయ గణపతి చక్రవర్తి నౌకా వాణిజ్యంపై మోటుపల్లి శాసనం వేయించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. నాడే వ్యాపారులు తమ పెట్టుబడులకు భద్రత, విధాన నిర్ణయాల్లో స్థిరత్వాన్ని కోరుకున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు పారిశ్రామికవేత్తలూ అవే కోరుకుంటున్నారని పీయూష్ గోయల్ వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ప్రపంచంలోని మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. ఊహించిన దానికంటే దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి సాధిస్తోందని తెలిపారు. ప్రస్తుతం మధ్య ఆసియా సంక్షోభం వంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, సంప్రదాయ అంచనాలు, ఊహలను అధిగమించి ఎగుమతులను పెంచామని వెల్లడించారు. మరోవైపు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సీఎం రేవంత్ పెట్టుకోవడాన్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్వాగతించారు.

ప్రధానమంత్రి దీపావళి కానుక పేరుతో కొత్తరకం మోసం

హైదరాబాద్: ప్రధాని దీపావళి కానుక పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్తరకం మోసానికి తెరలేపారు. ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వ పథకం పేరుతో దీపావళి పండుగ సందర్భంగా ప్రజలకు రూ.8,000 ఇస్తామంటూ వాట్సాప్‌లో ప్రచారం చేస్తున్నారు. అనుమానాస్పద వెబ్‌సైట్ లింక్‌లపై క్లిక్ చేయాలని సందేశాలు పంపుతున్నారు. నకిలీ లింక్‌ల ద్వారా వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. UPI ద్వారా అక్రమ లావాదేవీలు, మొబైల్‌లో హానికరమైన సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రూ.8,000 నగదు ప్రయోజనంపై వచ్చే సందేశాలను నమ్మొద్దు.. లింక్‌లపై క్లిక్ చేయొద్దని తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (TGCSB) హెచ్చరికలు జారీ చేసింది. OTP\T, UPI PINలు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను, ధ్రువీకరించని సందేశాలను ఎట్టి పరిస్థితుల్లోన
ా ఇతరులకు షేర్ చేయొద్దని సూచించింది. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్, ఋఋ. ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఇ .ఱఅలో ఫిర్యాదు చేయాలని తెలిపింది.

ఎల్‌నినో పడగ.. మార్చినాటికి భారత్‌లో 55వేల మరణాలు..!

ప్రపంచంపై ఎల్‌నినో పడగవిప్పింది. దాంతో ఒకచోట కరవు, ఇంకోచోట వరదలు, తుపానుల వంటి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. పెరుగుతోన్న ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణ నిపుణులు దీనిని సూపర్ ఎల్‌నినో (ూబజూవతీ జుశ్రీ చీఱఅశీ) అని పిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌నినో హీట్ మోర్టాలిటీ ట్రాకర్ విడుదల చేసిన గణాంకాలు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. ఈ అసాధారణ వాతావరణ మార్పు వల్ల సాధారణంగా వేసవిలో సంభవించే మరణాల కన్నా ప్రపంచవ్యాప్తంగా అదనంగా 3,73,000 మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, రానున్న ఆరు నెలల్లో ఈ మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేసింది. గ్లోబల్ సౌత్ దేశాల్లో విపరీతమైన వడగాలులు, వేడి సంబంధిత మరణాలు ఎక్కువగా ఉండొచ్చని మోర్టాలిటీ ట్రాకర్ నివేదిక హెచ్చరించింది. భారత్‌పై కూడా ఎల్‌నినో (జుశ్రీ చీఱఅశీ) ప్రభావం గట్టిగానే ఉంటుందని, అక్టోబర్ నుంచి మార్చి మధ్యలో 55వేల మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేసింది. అత్యధిక మరణాలు మార్చి నెలలోనే నమోదు కావొచ్చని వెల్లడించింది. నైజీరియాలో 56వేలు, ఇండోనేషియాలో 29వేలు, బ్రెజిల్‌లో 19వేల చొప్పున మరణాలు ఉండొచ్చని పేర్కొంది. 1950 తర్వాత ఈసారే అత్యంత బలమైన ఎల్‌నినో ఏర్పడిందని, దీని ప్రభావం 2027లోనూ కొనసాగుతుందని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూ) హెచ్చరించింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం
ఎల్‌నినో ప్రభావంతో ప్రాణనష్టాన్ని అంచనా వేయడానికి క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ ఈ మోర్టాలిటీ ట్రాకర్‌ను రూపొందించింది. “తీవ్రమైన వేడి ప్రభావాలను ముందుగానే గుర్తించడం ఉన్నంతలో మంచి విషయం. దీనివల్ల ప్రజలకు ఎక్కువ ప్రమాదం ఎక్కడ ఉందో గుర్తించి, ప్రాణనష్టం జరగకముందే నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది” అని ఈ ల్యాబ్ సహ వ్యవస్థాపకుడు మైఖెల్ గ్రీన్‌స్టోన్ అభిప్రాయం వ్యక్తంచేశారు. అభివృద్ధి చెందుతున్న, వెనకబడిన దేశాలను గ్లోబల్ సౌత్ (+శ్రీశీఎశ్రీ ూశీబ్ష్ట్ర)గా చెప్తుంటారు. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలో ఈ దేశాలు ఎక్కువగా ఉంటాయి. తలసరి ఆదాయం అంతంతమాత్రంగా ఉండటం, పేదరికం, మౌలిక సదుపాయాల లేమితో పాటు ప్రధానంగా వ్యవసాయంపైనే ఈ దేశాలు ఆధారపడుతుంటాయి.

అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న ఏపీకి అండగా నిలిచిన తెలంగాణ

అర్నబ్ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. తుపాను ధాటికి దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు సహకారం అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి పట్ల రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే స్పందించింది. ఈ మేరకు ఏపీకి ప్రత్యేక బృందాలను పంపింది. అర్నబ్ తుపాను ప్రభావంతో అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం సహా పలు ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, సుమారు 16,000లకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో వందలాది గ్రామాల్లో అంధకారం నెలకొంది. ఈ నేపథ్యంలో, విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఫోన్‌లో మాట్లాడి సహాయం కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తిపై భట్టి విక్రమార్క వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను ఏపీకి పంపేందుకు ఏర్పాట్లు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ నేతృత్వంలోని ఈ బృందాలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు బయలుదేరి, కూలిపోయిన స్తంభాలు, తెగిపడిన తీగల మరమ్మతు పనుల్లో పాల్గొంటున్నాయి. ప్రస్తుతం ఏపీలో 1,700 మంది స్థానిక సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమవ్వగా, మరో 500 మందిని ఇతర డిస్కంల నుంచి రప్పిస్తున్నారు. వీరికి తోడుగా తెలంగాణ సిబ్బంది కూడా చేరడంతో పనులు వేగవంతమయ్యాయి. వీలైనంత త్వరగా, వీలైతే 24 గంటల్లోనే విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా ఇరు రాష్ట్రాల సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తున్నారు.

తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యం సాధ్యమే

హైదరాబాద్: తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని.. పారిశ్రామికవేత్తలకు పూర్తి భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అడ్డంకులు తొలగిస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. తెలంగాణలో పెట్టుబడులు పెడితే తానే సంరక్షకుడిగా ఉంటానని భరోసా కల్పించారు. ఈరోజు (గురువారం) ఢిల్లీలో జరిగిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ –2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ,మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహ్మద్ అజారుద్దీన్, అధికారులు, పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ‘ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్’కు రావాలని ఆహ్వానించారు. సుమారు 400 ఏళ్ల క్రితమే హైదరాబాద్ ఒక ప్రపంచస్థాయి నగరంగా వెలిగిందని వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అనేక దేశాల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌లోని చార్మినార్ పరిసరాలకు వచ్చి వ్యాపారాలు చేసేవారని ప్రస్తావించారు. ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు, వెండి నకాషీ కళాకృతులను కొనుగోలు చేసేవారని తెలిపారు. నిజాం పాలకులు అద్భుతమైన కట్టడాలు, ప్రపంచస్థాయి మ్యూజియం, టంకశాల (నాణేల ముద్రణాలయం), విమానాశ్రయం, రైల్వేలు, అత్యుత్తమ విద్యా సంస్థలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని వెల్లడించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రపంచం గర్వించే మేథో నిపుణులు, నాయకులను అందించిందని చెప్పుకొచ్చారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ప్రేమ్ వత్స వంటి ప్రముఖులంతా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారని ప్రస్తావించారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయి ప్రతిభావంతులను తయారు చేయడంలో హైదరాబాద్‌కు ప్రత్యేకత ఉందని వివరించారు. పెట్టుబడిదారుల్లో చాలామందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై సందేహాలున్నాయి. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వాటిలో మూడు హైదరాబాద్‌కు అనుసంధానం కానున్నాయి. హైదరాబాద్ – చెన్నై, హైదరాబాద్ – బెంగళూరు, హైదరాబాద్ – పుణె మార్గాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. వరంగల్, ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణం ద్వారా కూడా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరిస్తోంది. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి మెట్రో రైలు విస్తరణ వరకు, నేవీ రాడార్ కేంద్రం నుంచి అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాల వరకు కేంద్రం నుంచి సహకారం పొందుతున్నాం. అభివృద్ధి విషయంలో ప్రభుత్వ జోక్యం కంటే, అవసరమైన చోట ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి అవకాశాలను విస్తరించాలి. మీ విజయపథంలో ఉన్న అడ్డంకులను తొలగిస్తాం. హైదరాబాద్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలతో పోటీ పడదు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలి. తెలంగాణ అభివృద్ధికి మీ అత్యుత్తమ ఆలోచనలను అందించండి. మీ సూచనలను పరిశీలించి, వాటిని ప్రభుత్వ విధానాలుగా అమలు చేస్తాం. తెలంగాణ ఎదుగుతోంది. ఈ ప్రగతి ప్రస్థానంలో మీరూ భాగస్వాములు కండి. మనమంతా కలిసి ఎదుగుతూ చరిత్ర సృష్టిద్దాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ‘1991 నుంచి హైదరాబాద్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రభుత్వాలు అధికారంలోకి ఉన్నాయి. రాజకీయంగా భిన్నాభిప్రాయాలున్నప్పటికీ, హైదరాబాద్ పెట్టుబడుల ప్రస్థానానికి అంతా మద్దతుగా నిలిచారు. నేను ఇక్కడ సుదీర్ఘంగా ప్రసంగించడానికి రాలేదు. పెట్టుబడిదారుల అభిప్రాయాలను వినడానికి వచ్చాను. వ్యాపార రంగం గురించి మాకంటే మీకే ఎక్కువ అవగాహన ఉంది. మీ నుంచి నేర్చుకుంటాం, మీ అభిప్రాయాలను అర్థం చేసుకుంటాం, వాటిని ఆచరణలో పెడతాం. తెలంగాణలో మీరు పెట్టే పెట్టుబడులకు భద్రత కల్పించడం, అవి వృద్ధి చెందేలా చూడటం నా వ్యక్తిగత బాధ్యత. మీ పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటా. మీరు ఆశిస్తున్న వృద్ధి అంచనాలను రెట్టింపు చేయండి. మీకు ఏం కావాలో చెప్పండి. విధానపరమైన నిర్ణయాలైనా, ప్రభుత్వ సహకారమైనా, మీకు అవసరమైన మద్దతు అందించే బాధ్యతను నేను తీసుకుంటా. ‘తెలంగాణ రైజింగ్ 2047’ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళిక. ఇది ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్యానికి అనుగుణంగా ఉంది. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగితే, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలి. ప్రస్తుతం దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 5 శాతంగా ఉంది. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం. పెట్టుబడిదారుల్లో చాలామందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై సందేహాలున్నాయి. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్.. తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది ‘30 శాతం కమీషన్ సర్కార్’ అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. ‘నిజం నిలకడ మీద తేలుతుంది’ అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. మున్ముందు తనపై ఫార్ములా–ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

హైదరాబాద్ స్వీట్ షాపులపై దాడులు.. పుల్లారెడ్డి సహా పలు సంస్థలపై వేటు

దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ హైదరాబాద్‌లోని పలు స్వీట్ షాపులు, తయారీ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అపరిశుభ్ర వాతావరణంలో స్వీట్లు తయారు చేస్తున్నారని గుర్తించి... నగరంలో ఎంతో పేరున్న జి. పుల్లారెడ్డి స్వీట్స్ సహా పలు సంస్థలపై కఠిన చర్యలు తీసుకున్నారు. పుల్లారెడ్డి స్వీట్స్ ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌ను సస్పెండ్ చేశారు. టీజీ సేఫ్ (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్), పోలీసులతో కూడిన 13 బృందాలు జీహెచ్ఎంసీ పరిధిలోని 16 ప్రధాన స్వీట్ షాపులపై ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో మొత్తం రూ.16.86 లక్షల విలువైన 3,546 కిలోల కల్తీ, పాడైపోయిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు 5 సంస్థల లైసెన్సులను సస్పెండ్ చేయగా, లైసెన్సులు లేకుండా నడుస్తున్న మరో 5 షాపులను మూసివేశారు. సనత్‌నగర్‌లోని పుల్లారెడ్డి స్వీట్స్ తయారీ యూనిట్‌లో కుళ్లిన కూరగాయలు, ఎలుకల వ్యర్థాలు, గడువు ముగిసిన పదార్థాలను గుర్తించిన అధికారులు నిర్ఘాంతపోయారు. వంటగది, శుభ్రపరిచే ప్రదేశాలు అత్యంత అపరిశుభ్రంగా ఉండటంతో లైసెన్సును తక్షణమే సస్పెండ్ చేశారు. ఇక్కడి నుంచే ఏకంగా రూ.15.03 లక్షల విలువైన 3,133 కిలోల ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. చార్మినార్‌లోని ఆగ్రా మిఠాయి ఘర్, వనస్థలిపురంలోని స్వీట్ వన్ రుచులు, ఫలక్‌నుమాలోని బాలాజీ శ్రీ కిషన్ మిఠాయి భండార్, కాటేదాన్‌లోని హిరాణి ఫుడ్స్ లైసెన్సులను కూడా సస్పెండ్ చేశారు. వీటితో పాటు లైసెన్సులు లేకుండా అపరిశుభ్రంగా నడుపుతున్న చంపాపేట్‌లోని బాలాజీ స్వీట్స్, సికింద్రాబాద్‌లోని మమతా స్వీట్ హౌస్ సహా మరో మూడు దుకాణాలను అధికారులు మూసివేయించారు. తనిఖీల్లో భాగంగా 22 ఆహార నమూనాలను సేకరించి, పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

వేగుచుక్క

నిరుద్యోగులకు గుడ్ న్యూస్ ..టీజీపీఎస్సీ నుంచి
102 జాబ్స్ నోటిఫికేషన్!

హైదరాబాద్, అక్టోబర్ 29:

తెలంగాణ నిరుద్యోగులకు సర్కారు కొలువుల ఛాన్స్ వచ్చేసింది .. ఆర్థిక, గణాంక శాఖలో 102 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. మండల ప్లానింగ్ అండ్ స్టాటిస్టికల్ ఆఫీసర్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పోస్టుల కోసం అక్టోబర్ 30 నుంచి నవంబర్ 27 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు. స్టాటిస్టిక్స్ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీ చేసినోళ్లు అర్హులు. నెలకు రూ.36,750 నుంచి రూ.1,06,990 వరకు జీతం ఉంటది. పరీక్ష జనవరిలో నిర్వహించే అవకాశముంది. అర్హులైన అభ్యర్థులు లాస్ట్ డేట్ దాకా ఆగకుండా అధికారిక నోటిఫికేషన్ చూసి అప్లై చేసుకోండ్రి.

ఆర్ఎస్ఎస్ అడ్డాలోనే బీజేపీకి షాక్..
బ్యాలెట్‌తో బుల్లెట్ దించినం

హైదరాబాద్, అక్టోబర్ 29

: ఎన్ని గెలిచామన్నది కాదు.. ఎక్కడ గెలిచామన్నదే ఇంపార్టెంట్ అంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు కామెంట్స్ చేసిండు. నాగ్‌పూర్‌లో కాంగ్రెస్ గెలుపు బీజేపీకి గట్టి ఝలక్ అన్నడు. వారణాసి ఫలితాలపై మోదీ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేసిండు. రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రతిపక్షాలకు ప్రజాదరణ పెరుగుతోందని చెప్పిండు. నవంబర్ 1న ఢిల్లీలో ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా భారీ నిరసన చేపడతామని ప్రకటించిండు. అటు బీజేపీకి వచ్చే ఎన్నికల్లో మూడంకెల సీట్లు కూడా రావంటూ పొలిటికల్ బాంబు పేల్చిండు.

భాగ్యనగరానికి తాగునీటి ముప్పు!

తొమ్మిది నియోజకవర్గాల్లో తీవ్రమయ్యే అవకాశం
మంజీరా, సింగూరు జలాశయాలు అడుగంటడమే కారణం
ప్రత్యామ్నాయంగా ఎల్లంపల్లి నుంచి సరఫరాకు ఏర్పాట్లు
పైపులైన్ల అనుసంధానానికి యుద్ధప్రాతిపదికన కసరత్తు

హైదరాబాద్

ఎల్‌నినో నేపథ్యంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు హైదరాబాద్ నగర ప్రజలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ప్రధానంగా మంజీర, సింగూరు జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటడం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. నగరంలోని ఎక్కువ ప్రాంతాల్లో మంజీర పైపులైన్లు విస్తరించి ఉండటంతో దాదాపు తొమ్మిది కీలక నియోజకవర్గాల ప్రజలు నీటిఎద్దడిని ఎదుర్కొనే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ముమ్మరం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

జంట జలాశయాల్లోని నీటిని కాపాడుకునేందుకు..

మహా నగరానికి ప్రధానంగా జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మంజీరా, సింగూరు, కృష్ణా, గోదావరి నుంచి తాగునీరు సరఫరా అవుతోంది. ప్రస్తుత పరిస్థితులను అంచనా వేస్తూ... జంట జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని 360 రోజులకు సర్దుబాటు చేసేలా సరఫరాను క్రమబద్ధీకరిస్తున్నారు. 40 ఎంజీడీ(మిలియన్ గ్యాలన్స్ పర్ డే)లు సరఫరా చేయాల్సి ఉండగా... 27 ఎంజీడీలను సరఫరా చేస్తున్నారు.

ఆ ప్రాంతాల్లో 60 రోజులే సర్దగలమంటున్న జలమండలి

హైదరాబాద్ మహానగరం 22 నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. వీటిలోని తొమ్మిది నియోజకవర్గాల ప్రజలకు మంజీరా పైపులైన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతోంది. ప్రస్తుతం సింగూరులో 29.91 టీఎంసీలకు 3.029 టీఎంసీలు, మంజీరాలో 1.50 టీఎంసీలకు 0.19 టీఎంసీల జలాలే అంటే 10% మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నీటి ఆవిరి, లీకేజీలు.... ఇతరత్రాపోను రెండు జలాశయాల్లో ఇప్పుడున్న నిల్వలు గరిష్ఠంగా 60 రోజులకు మాత్రమే అతికష్టమ్మీద సర్దుబాటు చేయొచ్చని జలమండలి అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. అందుకే ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి అదికూడా 40 నుంచి 45 నిమిషాలపాటు మాత్రమే సరఫరా చేస్తున్నారు.

భూగర్భ జలాలు అడుగంటడంతో సమస్య

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఐటీ ప్రాంతాలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలో మంజీరా పైపులైన్లు విస్తరించి ఉన్నాయి. ఇప్పటికే అక్కడ భూగర్భ జలాలు అడుగంటి ట్యాంకర్లకు గిరాకీ భారీగా పెరిగింది. మంజీరా నుంచి సరఫరా ఆగిపోతే కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ, భరత్‌నగర్, మూసాపేట ప్రాంతాలు ప్రభావం అవుతాయి. పటాన్‌చెరు నియోజకవర్గం మొత్తం, ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో ఎర్రమంజిల్, సోమాజిగూడ, బంజారాహిల్స్ ప్రాంతాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యూసుఫ్‌గూడ, బోరబండ, కార్వాన్‌లో షేక్‌పేట, టోలీచౌకీ ప్రాంతాలు, సనత్‌నగర్‌లో అమీర్‌పేట, సనత్‌నగర్ ప్రాంతాలు, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కిస్మత్‌పూర్, నార్సింగి, కుత్బుల్లాపూర్ సెగ్మెంట్‌లో నిజాంపేట, ప్రగతినగర్ ప్రాంతాలు ప్రభావితమయ్యే ప్రమాదం పొంచి ఉంది.

ప్రత్యామ్నాయ ప్రణాళికతో సన్నాహాలు

మంజీరా పైపులైన్లు ఉన్న ప్రాంతాలను గోదావరి ఫేజ్-1తో అనుసంధానం చేస్తే సమస్యను అదిగమించే అవకాశం ఉంటుంది. అది జరగాలంటే ఎల్లంపల్లి జలాశయంలో నీరు పుష్కలంగా ఉండాలి. ఆ దిశగా చర్యలు చేపట్టాలని జలమండలి అధికారులు నీటిపారుదల శాఖను కోరారు. ప్రస్తుతం ఎల్లంపల్లిలో 20.17 టీఎంసీల సామర్థ్యానికి 17.703 టీఎంసీల నిల్వలున్నాయి. ప్రస్తుతం తాగు, సాగునీటికి వినియోగిస్తున్నారు. మున్ముందు ఈ నిల్వలను తాగునీటి సరఫరాకు మాత్రమే వాడితేనే గండం నుంచి గట్టెక్కే అవకాశం ఉంటుంది. ఇక్కణ్నుంచి ప్రస్తుతం 163 ఎంజీడీల నీరు నగరానికి సరఫరా అవుతోంది. ప్రస్తుతం మంజీరా పైపులైన్లను... గోదావరి పైపులైన్లకు అనుసంధానించే పనులు కొనసాగుతున్నాయి. రాబోయే రెండు నెలల్లోపు పనులు పూర్తయితే సమస్యను సమర్థంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

మూసీ ముసుగులో లక్షన్నర కోట్ల లూటీనా?..

రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్!

హైదరాబాద్, అక్టోబర్ 29:

రాష్ట్రంలో తాగునీటికి దిక్కులేదు.. సాగునీటికి దిక్కులేదు.. మూసీ సుందరీకరణకు మాత్రం పదివేల కోట్ల ప్లాన్లా భాయ్! అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టు పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. పబ్లిక్ హియరింగ్ పేరుతో ప్రజల గొంతు నొక్కుతున్నారని ఫైర్ అయ్యారు. కరువుతో రైతులు అల్లాడుతుంటే, పది టీఎంసీల నీటిని మూసీలో పోస్తామనడం ఏం ప్రాధాన్యమని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తూ కేటీఆర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయ్!

హసీనా హెలికాప్టర్ వీడియోతో లింక్..
మాజీ ఎయిర్‌ఫోర్స్ అధికారి మృతి మిస్టరీ!

వెబ్ డెస్క్, అక్టోబర్ 29:

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచినప్పటి హెలికాప్టర్ వీడియోతో సంబంధం ఉందని భావిస్తున్న మాజీ ఎయిర్‌ఫోర్స్ అధికారి కేఎం తహ్సీన్ఫ్ సౌరీ అనుమానాస్పదంగా చనిపోయారు.. ఢాకాలోని తురాగ్ నదిలో అక్టోబర్ 28న ఆయన మృతదేహం లభ్యమైంది. 28 ఏళ్ల సౌరీ అక్టోబర్ 27 నుంచి కనిపించకుండా పోయారు. ఐఫోన్, చేతి గడియారం ఆధారంగా పోలీసులు గుర్తించారు. ఇది హత్యేనని కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండగా.. మృతికి అసలు కారణం ఇంకా తేలలేదు. పోస్టుమార్టం నివేదిక కోసం అధికారులు ఎదురుచూస్తున్నారు.

ఓటు చోరీకి ఢిల్లీ చలో..రాహుల్ గాంధీ పిలుపు!

నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి రణభేరి.. రాజ్యాంగ పరిరక్షణే అజెండా!

వెబ్ డెస్క్, అక్టోబర్ 29:

ఓటు హక్కుకు దగా జరుగుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీ మార్చ్‌కు పిలుపిచ్చారు. .నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో జరిగే 'చలో ఢిల్లీ' ర్యాలీ ఏ ఒక్క పార్టీ కోసం కాదని, దేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసమని చెప్పారు. విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనుకునే వారంతా భాగస్వాములు కావాలని కోరారు. పోలీసుల చర్యలకు భయపడొద్దంటూ ధైర్యం చెప్పారు. మరోవైపు, ర్యాలీని భారీగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ఏర్పాట్లు చేస్తోంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. ఓటు చోరీ ఆరోపణలపై బీజేపీ, ఎన్నికల సంఘం స్పందనను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

రేషన్ బియ్యానికి సూపర్ పాలిష్..
సోనా మసూరి పేరుతో ఫుల్ బిజినెస్

హైదరాబాద్, అక్టోబర్ 29:

మార్కెట్లో బియ్యం ధరలు ఆకాశాన్నంటుతుంటే.. సామాన్యుడి జేబుకు చిల్లు పడ్తాంది. కిలో రూ.80--100 పెట్టి కొంటున్న సోనా మసూరి, హెచ్ఎంటీ బియ్యం వెనుక అసలు కథ వేరే ఉందట.. పేదోళ్లకు ఇచ్చే రేషన్ బియ్యాన్నే రీసైకిల్ చేసి, ఫుల్ పాలిష్ కొట్టి, బ్రాండెడ్ ప్యాకెట్లలో నింపి అమ్ముతున్న మాఫియా బాగోతాన్ని సివిల్ సప్లైస్, విజిలెన్స్ అధికారులు బయటపెట్టారు. కర్మాన్‌ఘాట్ సహా పలు ప్రాంతాల్లో దాడులు చేసి శాంపిళ్లు సేకరించారు. షాపులు మూసేసి కొందరు వ్యాపారులు పరారయ్యారు. అక్రమార్కుల చిట్టా సిద్ధంగా ఉందని, కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర హెచ్చరించారు.

3 డ్రమ్ముల్లో నోట్ల కట్టలు భూమిలో పాతిపెట్టారు

ప్రయాగ్‌రాజ్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లా బరాయ్‌పుర్ రామ్‌నగర్ గ్రామంలో ఓ ఇంటిపై దాడి చేసిన పోలీసు బృందాలు భూమిలో పాతిపెట్టిన మూడు డ్రమ్ముల నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నాయి. దొంగిలించిన సొమ్మును ఇలా దాచిపెట్టినట్లు తమకు సమాచారం అందడంతో గ్రామంలోని రాజేశ్ యాదవ్, రాకేశ్ యాదవ్‌ల ఇంటిపై ఈ దాడి చేసినట్లు పోలీసులు గురువారం వెల్లడించారు. పోలీసు అధికారుల సమక్షంలో వెలికితీసిన డబ్బును వెంటనే సీజ్ చేశామని, ఈ దృశ్యాలను వీడియో తీసినట్లు గంగానగర్ డీసీపీ సోనమ్ కుమార్ తెలిపారు. రూ.500 నోట్ల కట్టలతో భారీగా ఉన్న నగదును లెక్క పెట్టే కార్యక్రమాన్ని ఐటీ అధికారులు గురువారం సాయంత్రం ప్రారంభించారు. స్వాధీనం చేసుకున్న మొత్తం నగదు ఎంత అనేది లెక్కింపు పూర్తయ్యాకే చెప్పగలమని, అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు డీసీపీ చెప్పారు.

మోదీ ఖాతాలో మరో టూరిజం మాస్టర్‌పీస్..
రూ.9.49 కోట్లతో రేన్ ఫారెస్ట్!

ఎల్లుండి ఏక్తా నగర్‌లో ప్రారంభం..220 మీటర్ల గ్లాస్ స్కైవాక్ స్పెషల్ అట్రాక్షన్!

వెబ్ డెస్క్, అక్టోబర్ 29

: గుజరాత్‌లోని 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' దగ్గర టూరిజానికి కొత్త జోష్ రాబోతోంది..సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ప్రధాని నరేంద్ర మోదీ రూ.9.49 కోట్లతో నిర్మించిన రేన్ ఫారెస్ట్‌ను ప్రారంభించనున్నారు. 47 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ హరితవనంలో 220 మీటర్ల గ్లాస్ స్కైవాక్, కృత్రిమ జలపాతం, రాతి కాలిబాటలు స్పెషల్ అట్రాక్షన్! దేశంలోని వివిధ ప్రాంతాల అరుదైన వృక్షజాతులతో పాటు, విద్యార్థుల కోసం సమాచార కేంద్రం, చిన్నారులకు ఆటల ప్రాంగణం కూడా ఏర్పాటు చేశారు. జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో 'ట్రెయిల్ ఆఫ్ యునైటెడ్ ఇండియా' థీమ్ వాక్ కూడా మరో ప్రత్యేక ఆకర్షణ కానుంది.

ట్యాంక్‌బండ్ నుంచి నాంపల్లికి బీజేపీ రూటు మార్పు?

నవంబర్ 2న అమిత్ షా మహాపాదయాత్ర.. సభకు ఎగ్జిబిషన్ గ్రౌండ్ గురి!

హైదరాబాద్, అక్టోబర్ 29:

ఎస్ఐఆర్ మీద విపక్షాల ప్రచారానికి కౌంటర్ ఇచ్చేందుకు బీజేపీ మహాప్లాన్ వేస్తాంది.. నవంబర్ 2న హైదరాబాద్‌లో జరగాల్సిన మహాపాదయాత్రకు తొలుత ట్యాంక్‌బండ్‌ను అనుకున్నా.. భద్రత, పరిపాలనా కారణాలతో రూటు మార్చే ఆలోచనలో పడింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తుండటంతో జనసమీకరణ కూడా భారీగానే ఉండే ఛాన్స్ ఉందట. పాదయాత్ర తర్వాత బహిరంగ సభకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను బీజేపీ నేతలు పరిశీలించారు. అయితే, వేదిక మార్పుపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్, ఇండియా కూటమి ఆరోపణలకు సమాధానం చెప్పడమే ఈ యాత్ర టార్గెట్!

నాని దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు!

హైదరాబాద్, అక్టోబరు 28 ::

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, ఆయన భార్య అంజనా యేలవర్తి తమ 14వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాని సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. దీంతో పలువురు అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 'మా ప్రేమ కథకు 14 ఏళ్లు' తమ వైవాహిక బంధం గురించి నాని స్పందిస్తూ.. "ఈ విజయ వంతమైన కుటుంబ ప్రేమకథకు 14 ఏళ్లు" అనే భావంతో తన ఆనందాన్ని పంచుకు న్నారు. ఆయన చేసిన ఈ పోస్ట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. సినిమాల్లో వరుస విజ యాలతో ప్రేక్షకులను అలరిస్తున్న నాని.. వ్యక్తి గత జీవితంలోని ప్రత్యేక సందర్భాలను కూడా అభిమానులతో పంచుకుంటుంటారు. ప్రేమిం చి పెళ్లి చేసుకున్న జంట నాని, అంజ నా దాదాపు ఐదేళ్లపాటు ప్రేమించుకున్న అనంతరం పెద్దల అంగీకారంతో వివాహం చేసుకు న్నారు. 2012 అక్టోబరు 27న విశాఖపట్నంలో వీరి వివాహం జరిగింది.

ఫ్లాపులొచ్చినా తగ్గని నిధి అగర్వాల్ క్రేజ్!

సినిమా పరిశ్రమలో కథానాయికల కెరీర్ ఎక్కువగా విజయాలపైనే ఆధారపడి ఉంటుంది. వరుసగా కొన్ని సినిమాలు పరాజ యం పాలైతే అవకాశాలు తగ్గడం సాధారణం. అయితే టాలీవుడ్ నటి నిధి అగర్వాల్ మాత్రం ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నారు. ఆమె నటించిన కొన్ని సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, ప్రస్తుతం పలు భాషల్లో కొత్త చిత్రాలతో బిజీగా ఉన్నారు. దీంతో నిధి కెరీర్‌పై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. హిందీ సినిమాతో తెరంగేట్రం హైదరాబాద్‌లో జన్మించి బెంగళూరులో పెరిగిన నిధి అగర్వాల్ తొలుత మోడల్‌గా కెరీర్ ప్రారంభించారు. 2017లో విడుదలైన హిందీ చిత్రం 'మున్నా మైఖేల్'తో వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత తెలుగు చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టారు. 2018లో నాగచైతన్య కథానాయకుడిగా నటించిన 'సవ్యసాచి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు. అనంతరం అక్కినేని అఖిల్ సరసన 'మిస్టర్ మజ్ను'లో నటించారు. 'ఇస్మార్ట్ శంకర్'తో పెరిగిన గుర్తింపు నిధి కెరీర్‌లో 'ఇస్మార్ట్ శంకర్' కీలక చిత్రంగా నిలిచింది. రామ్ పోతినేని కథానాయకుడిగా నటించిన ఈ సినిమా విజ యంతో ఆమెకు మంచి గుర్తింపు లభించింది.



శిఖర్ చేసిన పనిని మర్చిపోలేను!

టాలీవుడ్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా తన తల్లి, దివంగత నటి శ్రీదేవి మరణించిన సమయంలో స్నేహితుడు శిఖర్ పహారియా తనకు అందించిన అండను గుర్తుచేసుకున్నారు. జీవితంలో అత్యంత కష్టమైన దశలో తనకు తోడుగా ఉండేందుకు శిఖర్ చేసిన పని తన మనసులో ప్రత్యేకంగా నిలిచిపోయిందని తెలిపారు. తాజాగా ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. అమ్మ మరణించినప్పుడు అండగా నిలిచాడు కరణ్ జోహార్ నిర్వహించే 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో పాల్గొన్న జాన్వీ కపూర్ తన జీవితంలోని కఠినమైన రోజుల గురించి మాట్లాడారు. 2018లో శ్రీదేవి మరణించినప్పుడు తాను తీవ్ర విషాదంలో ఉన్నానని గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో శిఖర్ లండన్‌లో చదువుకుంటున్నాడని, తన తల్లి మరణవార్త తెలియగానే చదువుకు కొంతకాలం విరామం తీసుకుని తన దగ్గరకు వచ్చాడని వెల్లడించారు. అంతేకాకుండా, శిఖర్ తన తండ్రితో కలిసి ఉంటున్నాడని తాను భావించానని, కానీ అతడు ముంబైలోని జుహూలో తన స్నేహితుడి ఇంట్లో దాదాపు నెల రోజులపాటు ఉన్నాడని తర్వాత తెలిసిందని జాన్వీ చెప్పారు. తనకు అండగా ఉండేందుకు అతడు చేసిన ఈ పనిని చాలా రోజుల తర్వాత తెలుసుకున్నానని, ఆ విషయం తనను ఎంతగానో కదిలించిందని వివరించారు. అప్పట్లో తామిద్దరం ప్రేమ సంబంధంలో లేమని కూడా ఆమె స్పష్టం చేసినట్లు సమాచారం. శిఖర్ ప్రేమ తనకు భద్రతనిచ్చింది జాన్వీ, శిఖర్ పహారియా కొంతకాలంగా ప్రేమలో ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే తమ బంధం గురించి ఇద్దరూ అధికారికంగా స్పష్టత ఇవ్వలేదు. అయినప్పటికీ, శిఖర్‌తో తనకున్న అనుబంధం గురించి జాన్వీ గతంలోనూ పలు సందర్భాల్లో మాట్లాడారు.

'హుషారు 2' టీజర్.. రంగంలోకి ఆర్. నారాయణమూర్తి!

హైదరాబాద్, అక్టోబరు 28

టాలీవుడ్‌లో యువతను ఆకట్టుకుని విజయాన్ని అందుకున్న చిత్రం 'హుషారు' (2018). స్నేహం, హాస్యం, యువత జీవితంలోని సరదా సంఘటనలతో ప్రేక్షకులను అలరించిన ఈ సినిమాకు కొనసాగింపుగా 'హుషారు 2' సిద్ధమవుతోంది. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన టీజర్ సామాజిక మాధ్యమాల్లో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. తొలి భాగానికి భిన్నంగా అడవి నేపథ్యం, యాక్షన్, హాస్యం కలగలిసిన కథతో ఈ సీక్వెల్ రాబోతున్నట్లు టీజర్ సూచిస్తోంది. 'చిత్రగుంజ్'లో మొదలైన సాహసం 'బాయ్స్ ఆర్ బ్యాక్' అనే మాటలతో ప్రారంభమయ్యే టీజర్‌లో రాహుల్ రామకృష్ణ తన స్నేహితుల బృందంతో కలిసి ఓ ఆలోచనను కార్యరూపంలో పెట్టేందుకు 'చిత్రగుంజ్' ప్రాంతానికి వెళ్లడం కనిపిస్తుంది. అడవి నేపథ్యంలో సాగే ఈ ప్రయాణంలో ఎదురయ్యే ప్రమాదాలు, విలన్ల నుంచి తప్పించుకునే ప్రయత్నాలు కథలో ఆసక్తిని పెంచుతున్నాయి. కామెడీతో పాటు అనూహ్య మలుపులు, యాక్షన్ సన్నివేశాలు కూడా ఉండనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. ప్రత్యేక ఆకర్షణగా ఆర్. నారాయణమూర్తి ఈ టీజర్‌లో ప్రజల స్టార్ ఆర్. నారాయణమూర్తి ప్రవేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన ఇందులో సాయుధ నక్సలైట్ నాయకుడి పాత్రలో కనిపించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. టీజర్ చివర్లో ఆయన చెప్పే "తమ్ముళ్లూ.. వేట మొదలెడదామా!" అనే సంభాషణ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ పాత్ర సినిమాలో ఎలాంటి ప్రాధాన్యం కలిగి ఉంటుందనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. నవ్వులు, యాక్షన్‌తో కొత్త కథ మొదటి భాగంలో 'కబూమ్' బీర్ తయారీ చుట్టూ సరదా సన్నివేశాలు సాగగా, ఈసారి టేకీలా వ్యాపారం, అడవి నేపథ్యం ప్రధానాంశాలుగా కనిపిస్తున్నాయి. రాహుల్ రామకృష్ణ తనదైన హాస్యం, వ్యంగ్య సంభాషణలతో టీజర్‌కు మరింత వినోదాన్ని జోడించారు. యువతను ఆకట్టుకునే హాస్యంతో పాటు యాక్షన్ అంశాలనూ మేళవించిన ఈ చిత్రం ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని అందిస్తుందో చూడాలి. టీజర్ విడుదలతో 'హుషారు 2'పై చర్చ మొదలైంది. అయితే సినిమా విడుదల తేదీ, ఇతర వివరాలపై చిత్రబృందం అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

వార్తల్లో నిజం లేదు: శ్రీనిధి శెట్టి

'కేజీఎఫ్' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రీనిధి శెట్టి.. తన పారి తోషికంపై గతంలో వచ్చిన వార్తలపై స్పందిం చారు. ఆ సినిమా విజయానంతరం ఆమె రూ.7 నుంచి రూ.8 కోట్ల వరకు పారితోషికం అడిగారంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తల్లో నిజం లేదని ఆమె స్పష్టం చేసినట్లు సమాచారం. డబ్బు కంటే మంచి కథలు, నాణ్యమైన పాత్రలకే తాను ప్రాధాన్యమిస్తానని శ్రీనిధి పేర్కొన్నారు. 'అంత పారితోషికం అడగలేదు' యశ్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కేజీఎఫ్'తో శ్రీనిధి శెట్టి కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా విజయం తర్వాత యశ్, ప్రశాంత్ నీల్, సంగీత దర్శకుడు రవి బస్రూర్ వంటి వారికి దేశవ్యాప్తంగా పేరు వచ్చింది. అయితే శ్రీనిధికి మాత్రం ఆ తర్వాత ఆశించిన స్థాయి లో వరుస అవకాశాలు రాలేదు. దీంతో ఆమె పారితోషికం ఎక్కువగా అడగడం వల్లే అవకా శాలు తగ్గాయంటూ ప్రచారం జరిగింది. తాజాగా ఈ వార్తలపై స్పందించిన శ్రీనిధి.. ఇప్పటివరకు తాను నటించిన సినిమాల సంఖ్యను బట్టి చూస్తే అంత భారీ మొత్తాన్ని పారితోషికంగా అడిగాననే ప్రచారాన్ని నమ్మడం కష్టమని చెప్పినట్లు తెలుస్తోంది.